రుతువుల మాయాజాలం.. భౌగోళిక అద్భుతం

భూమి చలనాలు

- భూమి పడమర నుంచి తూర్పువైపు పరిభ్రమిస్తుంది. భూమి రెండు చలనాలను కలిగి ఉంటుంది.
  అవి : భూభ్రమణం, భూ పరిభ్రమణం

భూ భ్రమణం

- భూమి తన చుట్టూ తాను తిరగడాన్ని భూభ్రమణం అంటారు. భూ భ్రమణం సమయంలో భూమి గంటకు 1610కి.మీ వేగంతో భ్రమిస్తుంది. భూమి దీనికి తీసుకునే సమయం 23గం.. 56ని.. 4.09 సె (సుమారుగా ఒక రోజు)

ఫలితాలు

- రాత్రి, పగలు ఏర్పడతాయి, సముద్ర ప్రవాహాలు, పవనాల దిశల్లో కొద్దిగా మార్పులు, పోటుపాటులు సంభవిస్తాయి.

భూ పరిభ్రమణం

- భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరగడాన్ని భూపరిభ్రమణం అంటారు.
- భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి ఏర్పాటు చేసుకున్న మార్గాన్ని 'భూ కక్ష్య' అంటారు. ఇది దీర్ఘవృత్తాకారంలో ఉంటుంది. దీని పొడవు 965 మి.కి.మీ
- భూ పరిభ్రమణానికి భూమి తీసుకునే సమయం 365 రోజుల 6గంటల 56 సెకనులు లేదా 365 రోజుల 1/4 గంటలు. దీన్నే భూ పరిభ్రమణం లేదా 'సౌర సంవత్సరం' అంటారు.
- భూ పరిభ్రమణ సమయంలో ప్రతి సంవత్సరం 6 గంటలు మిగలగా, నాలుగు సంవత్సరాలకు అదనంగా ఒక రోజు ఏర్పడుతుంది. అంటే ప్రతి 4 సంవత్సరాల్లో ఒకసారి 'లీపు సంవత్సరం' ఏర్పడుతుంది. లీపు సంవత్సరంలో ఫిబ్రవరి నెలలో 29గా గుర్తిస్తారు. సాధారణ సంవత్సరంలో ఫిబ్రవరి నెల 28రోజులు కలిగి ఉంటుంది.
- భూమి తన అక్షం మీద పరిశుభ్రమిస్తుందని ప్రకటించిన మొదటి భారతీయ ఖగోళ శాస్త్రవేత్త–ఆర్యభట్ట. ఈయన సూర్యసిద్ధాంతం, ఆర్యభట్టియం వంటి గ్రంథాలను రచించారు.
- భూ పరిభ్రమణం సమయంలో భూమికి, సూర్యునికి మధ్య దూరం ఎక్కువగా ఉంటే ఈ పరిస్థితిని రవి ఉచ్చ(ఆర్) 'అపహేళి' అని పిలుస్తారు. ఈ సమయంలో భూమికి సూర్యునికి మధ్య దూరం 152 కి.మీ ఇది జూలై 4న ఏర్పడుతుంది.
- భూ పరిభ్రమణ సమయంలో భూమికి సూర్యునికి మధ్య దూరం తక్కువగా వుంటే ఆ స్థితిని రవినీచ(ఆర్) పరిహేళి అని పిలుస్తారు. ఈ సమయంలో భూమికి సూర్యునికి మధ్య దూరం 147 కి.మి ఇది జనవరి 3న ఏర్పడుతుంది. (సాధారణ సమయంలో భూమి సూర్యునికి మధ్యదూరం 149.5 మి.కి.మీ)

గ్రూప్స్/ కోర్టు పరీక్షల ప్రత్యేకం

జాగ్రఫీ

ఫలితాలు:

- రుతువులు కాలాలు ఏర్పడతాయి
- పగలు, రాత్రి సమయాల్లో కొద్దిగా తేడాలు సంభవిస్తాయి.

విషవత్తులు

- భూమిపై పగలు, రాత్రి సమానంగా ఉండే రోజులను 'విషవత్తులు' అంటారు.
  ఇవి రెండు రకాలు
  ఎ. వసంత విషవత్తు – ఇది మార్చి 21న ఏర్పడుతుంది
  బి. శరత్కాల విషవత్తు– ఇది సెప్టెంబరు 23న ఏర్పడుతుంది.

అయనములు:

- సూర్యుని సాపేక్ష చలనాన్ని అయనం అంటారు. ఇది రెండు రకాలు

1. **ఉత్తరాయనం:** ఇది డిసెంబర్ 22న ప్రారంభమై జూన్ 21న ముగుస్తుంది
2. **దక్షిణాయనం :** ఇది జూన్ 21న ప్రారంభమై డిసెంబర్ 22న ముగుస్తుంది

అయనాంతాలు

- కర్కటరేఖ, మకరరేఖల మీద సూర్యు కిరణాలు లంబంగా(నిటారుగా) పడటాన్ని అయనాంతాలు అంటారు. ఇవి రెండు రకాలు

వేసవి అయనాంతం:

- కర్కటరేఖపై... ఉత్తర అక్షాంశం సూర్యకిరణాలు లంబంగా పడటాన్ని వేసవి అయనాంతం అంటారు.
- ఇది జూన్ 21న సంభవిస్తుంది (అంతర్జాతీయ యోగా దినోత్సవం)

శీతాకాల అయనాంతం:

- మకర రేఖపై దక్షిణ అక్షాంశం సూర్యకిరణాలు లంబంగా పడటాన్ని శీతాకాల అయనాంతం అంటారు
- ఇది డిసెంబర్ 22న ఏర్పడుతుంది
- సూర్యని చుట్టూ గ్రహాలు, గ్రహాల చుట్టూ ఉపగ్రహాలు భ్రమిస్తాయి.
- గ్రహణాల గురించి మొదట తెలియజేసిన శాస్త్రవేత్త– అర్యభట్ట
- గ్రహణం అంటే కనపడకపోవడం అని అర్థం
- గ్రహణాలు రెండు రకాలు :
  అవి : చంద్రగహణం, సూర్యగ్రహణం
- ఒక గ్రహణం తిరిగి అదే విధంగా ఏర్పడాలంటే 18 సంవత్సరాల 10 రోజులు ఏర్పడుతుంది
- ప్రతి అమావాస్య, పౌర్ణమిన గ్రహణాలు ఏర్పడవు. ఎందుకంటే భూ కక్ష్యకు చంద్రుని కక్ష్య 5.9 కోణంలో వాలి ఉండటం వల్ల
- సంవత్సరంలో 7 గ్రహణాలు మాత్రమే ఏర్పడతాయి
- 4 సూర్యగ్రహణాలు,
  3 చంద్రగ్రహణాలు (ఆర్)
  5 సూర్యగ్రహణాలు, 2 చంద్రగ్రహణాలు
- భూమికి చంద్రుడు దగ్గరగా వచ్చినప్పుడు ''సూపర్ మూన్'' అని పిలుస్తారు. ఇదే సమయంలో గ్రహణం ఏర్పడితే ''బ్లడ్ మూన్'' అని పిలుస్తారు.
- సంపూర్ణ సూర్యగ్రహణం సమయంలో మాత్రమే కనిపించే సూర్యుడి లోని పొర– కరోనా
- సంపూర్ణ సూర్యగ్రహణం గరిష్ఠంగా 7 నిమిషాల 40 సెకన్లు ఉంటుంది
- సంపూర్ణ చంద్రగ్రహణం గరిష్ఠంగా 90 నిమిషాలు ఉంటుంది.

అక్షాంశాలు- రేఖాంశాలు

- అక్షాంశాలు, రేఖాంశాలు గురించి మొదట తెలియజేసిన శాస్త్రవేత్త హిప్పార్కస్. ఆస్ట్రోలోబ్ అనే పరికరాన్ని కనిపెట్టి అక్షాంశాలను, రేఖాంశాలను గీశారు. ప్రపంచ పటాల్లో అడ్డంగా గీసిన రేఖలను అక్షాంశాలు అని నిలువుగా గీసిన రేఖలను రేఖాంశాలు అని పిలుస్తారు.
- అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా ఒక ప్రాంతం ఉనికి, శీతోష్ణస్థితి, సమయం మొదలైనవి తెలుసుకోవచ్చు

అక్షాంశాలు

- గ్లోబుపై అడ్డంగా గీసిన రేఖలను అక్షాంశాలు అంటారు. అక్షాంశాల సంఖ్య–180 0 మొత్తం అక్షాంశాల సంఖ్య–181 (భూమధ్య రేఖతో కలిపి)
- భూమధ్య రేఖ(0..0 అక్షాంశం/ మహావృత్తం/ మహావలయం)
- భూమధ్య రేఖ భూమిని అడ్డంగా రెండు భాగాలుగా విభజిస్తుంది. పైభాగాన్ని ఉత్తరార్ధ గోళం అని, కింది భాగాన్ని దక్షిణార్ధగోళం అని పిలుస్తారు.
- ఉత్తరార్ధగోళంలో 90 అక్షాంశాలు, దక్షిణార్ధ గోళంలో 90 అక్షాంశాలు ఉన్నాయి. భూమధ్య రేఖతో కలిపి 181 అక్షాంశాలున్నాయి
- భూమధ్య రేఖ నుంచి 1..0 కోణంతో మిగిలిన అక్షాంశాలను భూ మధ్యరేఖకు సమాంతరంగా గీస్తారు. అందువల్ల అక్షాంశాలను 'సమాంతర రేఖలు' అని కూడా పిలుస్తారు.
- భూమి మీద రెండు అక్షాంశాల మధ్య దూరం 111 కి.మి ఉంటుంది. (1^0 కోణీయ దూరం)
- భూమధ్యరేఖ వద్ద అక్షాంశాల పొడవు ఎక్కువగాను, ధ్రువాల వద్ద తక్కువగా ఉంటుంది. ధ్రువాల దగ్గర అక్షాంశాలు శూన్యంగా మారిపోతాయి.
- భూమధ్య రేఖ మూడు ఖండాల నుంచి ప్రయాణిస్తుంది. అవి
  1. ఆసియా 2. ఆఫ్రికా
  3. దక్షిణ అమెరికా
- ఆఫ్రికాలో కాంగో నది, దక్షిణ అమెరికాలో అమెజాన్ నది భూమధ్య రేఖను దాటి ప్రవహిస్తాయి.
- 23 $1/2^0$ ఉత్తర అక్షాంశాన్ని కర్కట రేఖ అంటారు
- 66..1/2 ఉత్తర అక్షాంశాన్ని ఉత్తర ధ్రువం అంటారు (ఉత్తర ధ్రువాన్ని చేరిన మొదటి వ్యక్తి– రాబర్ట్ పియరీ)
- 23 1/2 దక్షిణ అక్షాంశాన్ని మకర రేఖ అంటారు.
- 66 $1/2^0$ దక్షిణ అక్షాంశాన్ని అంటార్కిటికా వలయం అంటారు.
- 90^0 దక్షిణ అక్షాంశాన్ని దక్షిణ ధ్రువం అంటారు.
- దక్షిణ ధ్రువాన్ని చేరిన మొదటి వ్యక్తి ఆముండ్సెన్.

రేఖాంశాలు

- భూమి మీద నిలువుగా గీసిన రేఖలను 'రేఖాంశాలు' అని పిలుస్తారు.
- మొత్తం రేఖాంశాల సంఖ్య 360 మొదటిసారి భూమిని 360 డిగ్రీలుగా విభజించిన తొలి శాస్త్రవేత్త హిప్పార్కస్
- రేఖాంశాలను ఉపయోగించి ప్రధానంగా 'కాలాన్ని' తెలుసుకోవచ్చు
- భూమి తన చుట్టూ తాను తిరిగేటప్పుడు ఒక రేఖాంశం మీద మధ్యాహ్నం సమయంలో సూర్యకిరణాలు లంబంగా పడినప్పుడు ఈ రేఖాంశం మీద ఉన్న అన్ని ప్రాంతాల్లో కూడా మధ్యాహ్నం అవుతుంది. అందువల్ల రేఖాంశాలను 'మధ్యాహ్న రేఖలు' అని కూడా పిలుస్తారు.
- 0^0 రేఖాంశం ప్రధాన రేఖాంశం/ గ్రీనీచ్ రేఖాంశం / అంతర్జాతీయ కాల ప్రామాణిక రేఖ
- ఈ రేఖ భూమిని నిలువుగా రెండు భాగాలుగా వేరుచేస్తుంది
- పడమర వైపునున్న భాగాన్ని పశ్చిమార్ధ గోళమని, తూర్పు వైపు ఉన్న భాగాన్ని పూర్వార్ధ గోళమని పిలుస్తారు.
- 0^0 రేఖాంశం నుంచి 1^0 కోణంతో మిగిలిన రేఖాంశాలను గీస్తారు.
- భూమధ్య రేఖ వద్ద రెండు రేఖాంశాల మధ్య దూరం 111 కి.మీ. ధ్రువాల మధ్య రేఖాంశాలన్నీ కలుస్తాయి. అక్కడ వాటి మధ్య దూరం శూన్యం
- రేఖాంశాలు అర్ధవృత్త ఆకారంలో ఉంటాయి కాబట్టి వాటిని 'అర్ధ వృత్తాలు' అని కూడా పిలుస్తారు.
- 0^0 రేఖాంశం మూడు ఖండాలుగా ప్రయాణిస్తుంది.

అవి

1. ఐరోపా (బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్)
2. ఆఫ్రికా (అల్జీరియా, మాలీ, బార్కినోఫోసో, ఘనా)
3. అంటార్కిటికా, ఆర్కిటిక్ మహా సముద్రం మధ్యధార సముద్రం, అట్లాంటిక్ మహా సముద్రం గుండా ప్రయాణిస్తుంది.

- 0^0 రేఖాంశము బ్రిటన్ రాజధాని లండన్ నగరంలో థేమ్స్ ప్రాంతం గుండా ప్రయాణించడం వల్ల దీనిని గ్రీనిచ్ రేఖాంశము అని కూడా పిలుస్తారు.

అంతర్జాతీయ దీన రేఖ

- 180^0 తూరు, పశ్చిమ రేఖాంశాన్ని అంతర్జాతీయ దినరేఖ అని పిలుస్తారు.
- పశ్చిమార్ధ గోళంలో 179 రేఖాంశాలు, పూర్వార్ధ గోళంలో పశ్చిమ రేఖాంశము ఒకటే వుటుంది. దీనినే అంతర్జాతీయ దిన రేఖ అంటారు. ఇది గ్లోబులో 0^0 రేఖాంశానికి వెనుక వైపు జిగ్‌జాగ్‌గా వుంటుంది.
- ఈ రేఖ బేరింగ్ సముద్రం, ఫసిఫిక్ మహాసముద్రం గుండా ప్రయాణిస్తుంది.
- 1884 న్యూయార్క్ సమావేశంలో 0^0 రేఖాంశాన్ని అంతర్జాతీయ కాల ప్రమాణిక రేఖ గాను 180^0 తూర్పు పశ్చిమ రేఖాంశాన్ని అంతర్జాతీయ దిన రేఖ అని పిలుస్తారు.

స్థానిక కాలం

- స్థానిక కాలమానం ప్రకారం అనగా రేఖాంశంపై పగలు సూర్యుడు నడి నెత్తిన ప్రకాశించినప్పుడు 12 గంటలుగా తీసుకొని నిర్ణయించిన కాలాన్ని స్థానిక కాలం అంటారు.

ప్రమాణిక కాలం

- ఒక దేశానికి, ప్రాంతానికి కాని ఒక ప్రామాణిక రేఖాంశాన్ని నిర్ణయించి, ఆ రేఖాంశంపై ఉన్న స్థానిక కాలాన్ని ఆ దేశ లేదా ప్రాంత ప్రామాణిక కాలంగా వ్యవహరిస్తారు.
- ప్రపంచం మొత్తానికి గ్రీనిచ్ స్థానిక కాలాన్ని (0^0 రేఖాంశం) ప్రామాణిక కాలంగా వాడుతున్నారు.
- ఒక రోజులో 24 గం.. భూమి 360 రేఖాంశాలను భ్రమిస్తుంది.
- ఒక రేఖాంశాన్ని దాటడానికి భూమి తీసుకునే సమయం 4 నిమిషాలు
- 15^0 రేఖాంశాలను దాటడానికి భూమి తీసుకొనే సమయం 1 గంట. దీన్నే టైం జోన్ అంటారు. ప్రపంచంలో 24 టైం జోన్స్ ఉన్నాయి.

గమనిక :

- ప్రపంచంలో అత్యధిక టైం జోన్స్‌ను కలిగి ఉన్న దేశం ఫ్రాన్స్ (12), రష్యా (11), అమెరికా–11, కెనడా –6 ఆస్ట్రేలియా–9 టైం జోన్స్ (ప్రామాణిక కాలమనాలు) ఉన్నాయి.
- భారతదేశంలో టైం జోన్స్ సంఖ్య 2. (భారత భూభాగం 68^0 –97^0) తూర్పు రేఖాంశాల మధ్య కలదు. సుమారుగా 30 రేఖాంశాల మధ్య భారతదేశ కాల ప్రామాణిక రేఖ – 82– $1/2^0$ తూర్పు రేఖాంశం

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

కొచ్చిన్ పోర్ట్‌లో..

కొచ్చిన్ పోర్ట్ అథారిటీలో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 65
- **పోస్టులు:** టెక్నికల్ సూపర్‌వైజర్, జీపీ క్ర్యూ, సీమెన్ గ్రేడ్, వించ్ ఆపరేటర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 11
- **వెబ్‌సైట్:** https://cochinport.gov.in/ careers

జేఆర్ఎఫ్‌లో...

డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయో-డిఫెన్స్ టెక్నాలజీస్ (డీఐబీటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 18
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

రైట్స్ లిమిటెడ్‌లో...

రైట్స్ లిమిటెడ్‌లో టెక్నికల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 40
- **పోస్టులు:** టెక్నికల్ అసిస్టెంట్
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో డిప్లొమాలో ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 11
- **వెబ్‌సైట్:** https://www.rites. com/Career

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, గ్రూప్–డి : పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ప్రస్తుతం ఎన్ని రాష్ట్రాల్లో సమాచార హక్కు చట్టం అమల్లో ఉంది?

గ్రూప్స్ ప్రత్యేకం

జనరల్ నాలెడ్జ్

1. **భారత ప్రభుత్వ చట్టం 1935కు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
   ఎ. అవశిష్ట అధికారాలు గవర్నర్ జనరల్‌కు సంక్రమిస్తాయి
   బి. ఈ చట్టంలో 22 భాగాలు ఉన్నాయి
   సి. ఈ చట్టంలో 321 ఆర్టికల్స్ ఉన్నాయి
   డి. ఈ చట్టంలో 10 షెడ్యూల్స్ ఉన్నాయి
   1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
   3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి
2. **కింది అంశాలకు సంబంధించి సరైన సమాధానాన్ని గుర్తించండి.**
   ఎ. ఆగస్టు ప్రతిపాదనలు 1. 1945
   బి. క్రిప్స్ రాయబారం 2. 1940
   సి. సీఆర్ ఫార్ములా 3. 1944
   డి. వేవెల్ ప్రణాళిక 4. 1942
   1) ఎ–3, బి–4, సి–1, డి–2
   2) ఎ–2, బి–4, సి–3, డి–1
   3) ఎ–2, బి–4, సి–1, డి–3
   4) ఎ–4, బి–2, సి–3, డి–1
3. **బీఆర్ అంబేద్కర్‌ను ఆధునిక మనువుగా, రాజ్యాంగ పితామహుడిగా ఎవరు అభివర్ణించారు?**
   1) ఎంవీ ఫైలీ 2) ఎంఆర్ జయకర్
   3) కేఎం మున్షీ 4) గాంధీ
4. **భారత యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం విలీనం కోసం 'ఆపరేషన్ పోలో' అనే సైనిక చర్య ఎప్పుడు జరిగింది?**
   1) 1948, సెప్టెంబర్ 1 నుంచి 17 వరకు
   2) 1948, సెప్టెంబర్ 3 నుంచి 13 వరకు
   3) 1948, సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు
   4) 1948, సెప్టెంబర్ 15 నుంచి 18 వరకు
5. **భారత పౌరసత్వ చట్టం 1955 ద్వారా భారతదేశ వారసత్వాన్ని కోల్పోయే మార్గాల్లో లేని దాన్ని గుర్తించండి.**
   1) స్వచ్ఛందంగా వదులుకోవడం
   2) అంతమొందించడం
   3) అనివార్యమైన రద్దు
   4) సంపూర్ణ రద్దు
6. **రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు, వాటి వివరణకు సంబంధించి ఆర్టికల్స్‌లో సరైన జవాబును గుర్తించండి.**
   ఎ. స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు 1. ఆర్టికల్స్ 23 నుంచి 24
   బి. పీడనాన్ని నిరోధించే హక్కు 2. ఆర్టికల్ 32
   సి. రాజ్యాంగ పరిహారపు హక్కు 3. ఆర్టికల్స్ 19 నుంచి 22
   డి. సమానత్వపు హక్కు 4. ఆర్టికల్స్ 14 నుంచి 18
   1) ఎ–3, బి–1, సి–2, డి–4 2) ఎ–1, బి–3, సి–2, డి–4
   3) ఎ–3, బి–1, సి–4, డి–2 4) ఎ–2, బి–1, సి–3, డి–4
7. **స్త్రీలు, బాలికలతో బలవంతంగా అవమానకరమైన పనులు చేయించకూడదని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?**
   1) ఆర్టికల్ 22 2) ఆర్టికల్ 23
   3) ఆర్టికల్ 24 4) ఆర్టికల్ 25
8. **బడుగు, బలహీన వర్గాల ప్రజలకు 'ఉచిత న్యాయ సహాయాన్ని' అందించాలని ఆదేశిక సూత్రాల్లోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?**
   1) ఆర్టికల్ 38(ఎ) 2) ఆర్టికల్ 39(ఎ)
   3) ఆర్టికల్ 41(ఎ) 4) ఆర్టికల్ 42(ఎ)
9. **ఎవరి నేతృత్వంలోని కమిటీ సిఫారసుల మేరకు భారత రాజ్యాంగంలో ప్రాథమిక విధులను చేర్చారు?**
   1) జేఎస్ వర్మ కమిటీ
   2) సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ
   3) రంగనాథ్ మిశ్రా కమిటీ
   4) నానాపాత్క వాలా కమిటీ
10. **రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం పార్లమెంట్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి సంతకాలతో చట్టాలుగా మారుతాయి?**
    1) ఆర్టికల్ 110 2) ఆర్టికల్ 111
    3) ఆర్టికల్ 113 4) ఆర్టికల్ 114
11. **'రెఫరెండం'కు సంబంధించి సరికానిది గుర్తించండి.**
    1) ఇది ప్రాతినిధ్య ప్రజాస్వామ్య పద్ధతిలో అంతర్భాగం
    2) ప్రపంచంలో తొలిసారి నెపోలియన్ 'రెఫరెండం'ను నిర్వహించాడు
    3) అమెరికాలో అనేక రాష్ట్రాల్లో దీన్ని వినియోగిస్తున్నారు
    4) దాన్ని స్విట్జర్లాండ్‌లో విరివిగా వినియోగిస్తున్నారు
12. **రాజ్యాంగం అమల్లోకి వచ్చిన అనంతరం ప్రస్తుత సుప్రీంకోర్టు ఢిల్లీ కేంద్రంగా ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?**
    1) 1950, జనవరి 26
    2) 1950, జనవరి 27
    3) 1950, జనవరి 28
    4) 1950, జనవరి 29
13. **లోక్‌సభలో వివిధ రాష్ట్రాలకు కేటాయించిన స్థానాల సీట్ల సంఖ్యకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
    ఎ. గుజరాత్ 1. 28
    బి. కర్ణాటక 2. 2
    సి. త్రిపుర 3. 26
    డి. ఉత్తరప్రదేశ్ 4. 80
    1) ఎ–3, బి–1, సి–2, డి–4
    2) ఎ–3, బి–1, సి–4, డి–2
    3) ఎ–1, బి–3, సి–2, డి–4
    4) ఎ–2, బి–1, సి–3, డి–4
14. **ఇందిరాగాంధీ ప్రభుత్వం ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా న్యాయస్థానాలకు ఉన్న న్యాయ సమీక్షాధికారం పై పరిమితులు విధించినది?**
    1) 21వ రాజ్యాంగ సవరణ చట్టం 1969
    2) 25వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
    3) 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
    4) 49వ రాజ్యాంగ సవరణ చట్టం 1982
15. **ముఖ్యమంత్రి పదవిని మూడుసార్లు నిర్వహించిన మహిళలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
    1) జయలలిత, సుష్మాస్వరాజ్, షీలాదీక్షిత్
    2) మాయావతి, జయలలిత, నందినీ సత్పతి
    3) షీలా దీక్షిత్, మాయావతి, జయలలిత
    4) మాయావతి, షీలా దీక్షిత్, జానకీ రామచంద్రన్
16. **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదటి స్పీకర్‌గా ఎవరు వ్యవహరించారు?**
    1) అయ్యదేవర కాళేశ్వరరావు
    2) కల్లూరి సుబ్బారావు
    3) కొండా లక్ష్మణ్ బాపూజీ
    4) కే కోటిరెడ్డి
17. **మూడంచెల పంచాయతీరాజ్ విధానానికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.**
    1) 1959, అక్టోబర్ 2న రాజస్థాన్‌లో తొలిసారి ప్రారంభించారు
    2) ఈ విధానాన్ని అమలుచేసిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
    3) ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో 1959 నవంబర్ 1న ప్రారంభించారు
    4) ఈ విధానాన్ని అమలు చేసిన రెండో రాష్ట్రం ఉత్తరప్రదేశ్
18. **వికలాంగుల సంరక్షణ, సంక్షేమానికి సంబంధించిన ప్రకరణ?**
    1) 40 2) 43 3) 45 4) 41
19. **రాష్ట్రపతి పాలనలో ఉన్నప్పుడు రాష్ట్ర బడ్జెట్‌ను ఎవరు ఆమోదిస్తారు?**
    1) రాష్ట్రపతి 2) గవర్నర్
    3) పార్లమెంట్ 4) అసెంబ్లీ
20. **జీరో అవర్ కాలపరిమితి?**
    1) గంట 2) అరగంట
    3) 45 ని.లు
    4) నిర్ణీత సమయం ఉండదు
21. **కింది ఏ శాసన ప్రక్రియలో ప్రభుత్వంపై విమర్శ ఉండదు?**
    1) పాయింట్ ఆఫ్ ఆర్డర్
    2) అభిశంసన తీర్మానం
    3) జీరో అవర్ 4) పైవన్నీ
22. **కింది ఎన్ని రాష్ట్రాల విధాన సభ సభ్యుల సంఖ్య సమానంగా ఉంది?**
    1) 5 2) 6 3) 7 4) 8
23. **విద్యుచ్ఛక్తి ఏ జాబితాలో ఉంది?**
    1) కేంద్ర జాబితా
    2) రాష్ట్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా
    4) అవశిష్ట జాబితా
24. **అటార్నీ జనరల్ ఆ పదవిలో, ఎంత కాలానికి నియమించబడతారు?**
    1) 4 సం.లు 2) 6 సం.లు
    3) 7 సం.లు
    4) రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకు
25. **మూడంచెలు గల పంచాయతీరాజ్ వ్యవస్థ రాజ్యాంగంలో ఏ భాగంలోని పేర్కొన్నారు?**
    1) 3వ భాగం 2) 21వ భాగం
    3) 9వ భాగం 4) 8వ భాగం
26. **దేశంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డులు ఎన్ని?**
    1) 60 2) 61 3) 62 4) 63
27. **కింది వాటిలో సరైనది?**
    1) మాగ్నాకార్టా–1215
    2) ఇంగ్లిష్ బిల్ ఆఫ్ రైట్స్– 1689
    3) అమెరికన్ బిల్ ఆఫ్ రైట్స్ –1781
    4) పైవన్నీ సరైనవే
28. **కేంద్ర సమాచార కమిషన్ సభ్యులను తొలగించే అధికారం ఎవరికి ఉంటుంది?**
    1) రాష్ట్రపతి 2) పార్లమెంట్
    3) కేంద్ర ప్రభుత్వం
    4) సుప్రీంకోర్టు
29. **ప్రస్తుతం ఎన్ని రాష్ట్రాల్లో సమాచార హక్కు చట్టం అమలులో ఉంది?**
    1) 12 2) 15 3) 16 4) 18
30. **కింది వాటిలో ఏది సరిగా జతపరిచినది?**
    1) వికలాంగుల హక్కుల చట్టం – 1995
    2) మానసిక ఆరోగ్య చట్టం – 1987
    3) బాల కార్మిక నిషేధ నియంత్రిత చట్టం – 1986
    4) పైవన్నీ సరైనవే
31. **తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఏ పార్టీ నాయకత్వంలో జరిగింది?**
    1) కమ్యూనిస్ట్ పార్టీ
    2) కాంగ్రెస్ పార్టీ
    3) జనసంఘ్ 4) సోషలిస్ట్ పార్టీ

32. **కింది వాటిని జతపరచండి.**
    ఎ. బేగంబజార్ కుట్ర కేసు 1. 1862
    బి. రాంజీగోండు తిరుగుబాటు 2. 1860
    సి. నయాపూర్ నిర్మాణం 3. 1859
    డి. నిజాం సంస్థానంలో పోస్ట్ ఆఫీస్ 4. 1862
    1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి 4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
33. **జతపరచండి.**
    ఎ. వరంగల్ జిల్లా ప్రసిద్ధి నృత్యం 1. బేతాళ నృత్యం
    బి. నిజామాబాద్ జిల్లాలో పుట్టిన కళ 2. గుస్సాడి
    సి. దీపావళికి ప్రదర్శించే నృత్యం 3. చిందు భాగవతం
    డి. దసరాలో ప్రదర్శించే నృత్యం 4. పేరిణీ శివతాండవం
    1) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ 2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    3) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి 4) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
34. **1911లో ఏర్పాటు చేసిన 'మన్య సంఘం' లక్ష్యం?**
    1) బాల్య వివాహాలను వ్యతిరేకించడం
    2) జోగిని, మురళీ, బసివి వ్యవస్థల నిర్మూలన
    3) దళిత పిల్లల్లో విద్యావ్యాప్తి
    4) పైవన్నీ
35. **తెలంగాణ తొలి ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సిద్ధాంత కర్తగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి ఎవరు?**
    1) కేసీఆర్ 2) కేశవరావు
    3) జయశంకర్
    4) కొండాలక్ష్మణ్ బాపూజీ
36. **ఆంధ్రోద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 1975, అక్టోబర్ 1న ఏ ఫార్ములాను అమలు చేసింది?**
    1) ఆరు సూత్రాల ఫార్ములా
    2) ఏడు సూత్రాల ఫార్ములా
    3) ఎనిమిది సూత్రాల ఫార్ములా
    4) ఏదీకాదు
37. **ప్రజలను చైతన్యపరచడానికి 'గ్రామాలకు తరలిరండి' కార్యక్రమాన్ని చేపట్టిన విద్యార్థి సంఘం?**
    1) అఖిల భారత విద్యార్థి పరిషత్
    2) రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ)
    3) ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ 4) ఏదీకాదు
38. **జతపరచండి.**
    ఎ. మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు 1. మారిషస్
    బి. రెండో ప్రపంచ తెలుగు మహాసభలు 2. తిరుపతి
    సి. మూడో ప్రపంచ తెలుగు మహాసభలు 3. హైదరాబాద్
    డి. నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలు 4. కౌలాలంపూర్
    1) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
    2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    3) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    4) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
39. **ఆర్థిక సంస్కరణల కారణంగా తెలంగాణలో ప్రధానంగా దెబ్బతిన్న రంగాలు ఏవి?**
    1) వ్యవసాయం, చేనేత రంగాలు
    2) రియల్ ఎస్టేట్ రంగం
    3) విద్యారంగం 4) హోటల్ పరిశ్రమ

జవాబులు

1.2	2.2	3.1	4.3
5.4	6.1	7.2	8.2
9.2	10.2	11.1	12.3
13.1	14.3	15.3	16.1
17.4	18.4	19.3	20.4
21.1	22.4	23.3	24.4
25.3	26.3	27.4	28.1
29.1	30.4	31.1	32.1
33.1	34.2	35.3	36.1
37.2	38.1	39.1	

ఆంజనేయులు
ఫ్యాకల్టీ,ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్